మీ సమస్యను
మీడియాకు చెప్పాలని ఉందా?
M.V.S.G.TILAK M.Sc., B.Ed.
Uttarandra Regional Bureau Chief
MANAM daily paper AP & TG
journalist.tilak03@gmail.com
Whatsapp : 9494524365
Please send ur news items,
we will publish it on our platform.
manamepaper.com
సంప్రదించండి



మనం
జనం కోసం అక్షర యజ్ఞం...
ఉమ్మడి
ఉత్తరాంధ్ర జిల్లాలు
గురువారం | 18 | జూన్ | 2026 పేజీలు : 10

# రెండేళ్ల నమ్మకం - అభివృద్ధి, సంక్షేమం ప్రభుత్వ ధ్యేయం

- ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వ పాలన
- వికాసం వైపు... కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలన పూర్తి
- జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు కొల్లు రవీంద్ర







2వ పేజీలో

**అనకాపల్లి , జూన్ 17 ( మనం న్యూస్ ) :** రాష్ట్ర ప్రభుత్వం రెండు సంవత్సరాల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా 98 విభిన్న అంశాలను వేడుకల థీమ్‌లుగా ప్రకటించగా, అనకాపల్లి జిల్లాకు 'ఫిషర్‌మెన్' (మత్స్యకారులు) థీమ్‌ను కేటాయించినందున బుధవారం ఉదయం స్థానిక ఎన్టీఆర్ స్టేడియం నందు ఘనంగా వేడుకలను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ముందుగా స్థానిక ఎన్టీఆర్ మార్కెట్ యార్డ్ నుండి ఎన్టీఆర్ స్టేడియం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు కొల్లు రవీంద్ర, రాష్ట్ర హోంశాఖ మాత్యులు వంగలపూడి అనిత, అనకాపల్లి పార్లమెంటు సభ్యులు సీఎం రమేష్, రాజ్యసభ సభ్యులు చింతకాయల విజయ్, శాసనసభ్యులు బండారు

## ఈనెల 19న రెండేళ్ల నమ్మకం, సంక్షేమం అభివృద్ధి కార్యక్రమం : విశాఖ జిల్లా కలెక్టర్



**విశాఖపట్నం , జూన్ 17 ( మనం న్యూస్ ) :** కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా" రెండేళ్ల నమ్మకం " సంక్షేమం అభివృద్ధి పేరుతో ఏయూ కన్వెన్షన్ లో ఈ నెల 19 న విజయోత్సవ కార్యక్రమం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిషోర్ తెలిపారు. ఈ మేరకు బీచ్ రోడ్డు లోని ఏయు కన్వెన్షన్ సెంటర్లో చేస్తున్న ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిషోర్, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ , జాయింట్ కలెక్టర్ విద్యాధరి ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబుతో కలిసి బుధవారం పరిశీలించారు. గత రెండు సంవత్సరాలలో జిల్లాలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై స్టాల్స్ ఏర్పాటు చేయాలని, జిల్లాలో జరిగిన పారిశ్రామిక ప్రగతి, ఉద్యోగాల కల్పన,



2వ పేజీలో


## ప్రజా సమస్యల పరిష్కారమే కూటమి ధ్యేయం : టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా

**తాడేపల్లి , జూన్ 17 ( మనం న్యూస్ ) :** కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి ప్రజా సమస్యలు పరిష్కరిస్తూ రాష్ట్ర అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తుందని టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస రావు అన్నారు. బుధవారం టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక ఎమ్మె ల్యే పల్లా శ్రీనివాసరావు తాడేపల్లిలోని తమ క్యాంప్ కార్యాలయంలో ప్రజలు,



## పీహెచ్‌సీని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా క్షయ, లెప్రసీ నియంత్రణ అధికారి డాక్టర్ రమేష్

**మధురవాడ / భీమునిపట్నం , జూన్ 17 ( మనం న్యూస్ ) :** మధురవాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా క్షయ మరియు లెప్రసి నియంత్రణ అధికారి డాక్టర్ రమేష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా టీబీ యూనిట్ పరిధిలోని కేసుల రికార్డులు, రిపోర్టులను ఆయన



2వ పేజీలో

# రెండేళ్ల నమ్మకం - అభివృద్ధి, సంక్షేమం ప్రభుత్వ ధ్యేయం

**ఒకటి తరువాయి** సత్యనారాయణమూర్తి, కొణతాల రామకృష్ణ, కే ఎస్ ఎన్ ఎస్ రాజు, సుందరపు విజయ్ కుమార్, పంచకర్ల రమేష్ బాబు, ఎమ్మెల్సీ వేపాడచిరంజీవి రావు, జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్, జాయింట్ కలెక్టర్ సౌర్యమాన్ పటేల్, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, జిల్లా అధికారులు ప్రజలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంచార్జ్ మంత్రివర్యులు కొల్లు రవీంద్ర మాట్లాడుతూ ఇంత పెద్ద ఎత్తున విజయవంతం చేసినందుకు ముందుగా ప్రజలకు ధన్యవాదాలు తెలుపుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విధ్వంసకర పాలన నుంచి వికాసం వైపు ప్రయాణం ప్రారంభమై నేటికి విజయవంతంగా రెండు సంవత్సరాలు పూర్తయినట్లు పేర్కొన్నారు. అదేవిధంగా జాతీయ స్థాయిలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం 12 సంవత్సరాల పరిపాలన పూర్తి చేసుకుందని తెలిపారు. రెండేళ్ల క్రితం ఇదే రోజున స్వర్ణాంధ్ర నిర్మాణానికి కూటమి ప్రభుత్వం గట్టి పునాది వేసిందన్నారు. నేడు కూటమి ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి, వికాసాల బాటలో రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తోందని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినందుకు జిల్లా కలెక్టర్‌కు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. కూటమి ప్రభుత్వం బాధ్యతలు చేపట్టే నాటికి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి పూర్తిగా అగమ్యగోచరంగా ఉందని, ఇటువంటి క్లిష్ట పరిస్థితుల్లోనూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సహకారం, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిపాలనా దక్షత, మరియు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వెన్నుదన్నుతో ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటూ ప్రభుత్వం ముందుకు సాగుతోందని వెల్లడించారు. రాష్ట్రంలోని వృద్ధులు, వితంతువులతో కూడిన సుమారు 63 లక్షల మంది లబ్ధిదారులకు పెన్షన్లను అందిస్తున్నామని, గత రెండు సంవత్సరాలలో పెన్షన్ల కోసమే దాదాపు రూ. 65,000 కోట్లు ఖర్చు చేసి, దేశంలోనే అత్యధికంగా పెన్షన్లు ఇస్తున్న రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను ముఖ్యమంత్రి నిలిపారని చెప్పారు. ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉన్నా అందరికీ వర్తించేలా తల్లికి వందనం మార్పులు చేశారు. దీని ద్వారా సుమారు 68 లక్షల మంది విద్యార్థుల తల్లుల ఖాతాల్లో ప్రతి సంవత్సరం రూ. 10,000 కోట్లు జమ చేయనున్నారని చెప్పారు. వచ్చే జూలైలో పాఠశాలలు తెరిచిన వెంటనే ఈ నిధులు తల్లుల అకౌంట్లలో నేరుగా పడతాయని స్పష్టం చేశారు. ప్రభుత్వం రాష్ట్ర వాటాగా రూ. 14,000, కేంద్ర వాటా రూ. 6,000 కలిపి మొత్తం రూ. 20,000 పెట్టుబడి సాయాన్ని రైతులకు అందిస్తోంది. మహిళా సాధికారత, సంక్షేమమే ధ్యేయంగా ఇప్పటివరకు 4 కోట్లకు పైగా ఉచిత గ్యాస్ సిలిండర్లను పంపిణీ చేశామని, అలాగే, 'స్త్రీశక్తి' కింద రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సదుపాయాన్ని కల్పించామన్నారు. అనకాపల్లిలో మత్స్యకారుల కోసం ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టారు. మత్స్యకార భృతి కింద 1,25,000 మంది లబ్ధిదారులకు రెండో విడతగా రూ. 250 కోట్ల 'బ్యాన్ పీరియడ్' నిధులను విడుదల చేశామన్నారు. నాయీ బ్రాహ్మణ సోదరులకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్‌ను అందిస్తున్నామని, అదేవిధంగా చేనేత కార్మికులకు చేతి మగ్గాలు ఉంటే 200 యూనిట్లు, పవర్ లూమ్స్ (మరమగ్గాలు) ఉంటే 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరాను విజయవంతంగా అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలను అందిస్తూ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు. ఇందులో భాగంగా కల్లుగీత కార్మికులకు వైన్ షాపుల కేటాయింపుల్లో 10 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందని, అదేవిధంగా భవన నిర్మాణ రంగం, మైనింగ్ లీజుల్లో వడ్డెర సోదరులకు 33 శాతం లీజులు కేటాయించడమే కాకుండా, 50 శాతం సబ్సిడీతో వారికి లీజులు ఇస్తూ అండగా నిలిచిందని ఇన్చార్జి మంత్రి పేర్కొన్నారు. రాష్ట్ర హోం శాఖ మాత్యులు వంగలపూడి అనిత మాట్లాడుతూ. అనకాపల్లి జిల్లాకు వచ్చే ప్రతి సాగునీటి పథకం, అభివృద్ధి మరియు సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికీ అందేలా చూస్తామని స్పష్టం చేశారు. రాబోయే మూడు సంవత్సరాలలో ఒక ప్రణాళికాబద్ధమైన విధానంతో ముందుకు వెళ్లి, అనకాపల్లి జిల్లాను రాష్ట్రంలోనే నంబర్ వన్ జిల్లాగా తీర్చిదిద్దడానికి వేదికపై ఉన్న ప్రజాప్రతినిధులందరూ శక్తివంచన లేకుండా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. జిల్లాకు ఎంతో కీలకమైన రైల్వే జోన్ విషయంలో ప్రత్యేక చొరవ చూపినందుకు పార్లమెంటు సభ్యులు సీఎం రమేష్ కు ధన్యవాదాలు తెలిపారు. జిల్లాలో జరిగిన మరియు జరగబోయే అభివృద్ధి కార్యక్రమాల గురించి నియోజకవర్గాల వారీగా ప్రస్తావించారు. అనకాపల్లి జిల్లాకు సుమారు రూ. 1,50,000 కోట్ల పెట్టుబడితో 'ఆర్సెలర్ మిట్టల్' సంస్థను తీసుకురాగలిగాం. దీనికి సంబంధించిన పనులను మొన్ననే ముఖ్యమంత్రి స్వయంగా ప్రారంభించారు. గూగుల్ వంటి ప్రతిష్టాత్మక సంస్థలతో పాటు మరిన్ని పరిశ్రమలు అనకాపల్లికి రాబోతున్నాయని తెలిపారు. అనకాపల్లి పార్లమెంట్ పరిధిలోని ఏడుకు ఏడు అసెంబ్లీ స్థానాలను గెలిపించి ప్రజలు కూటమిపై అపారమైన నమ్మకాన్ని ఉంచారు. పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్ కేంద్రం నుంచి రావలసిన నిధులను తీసుకురావడంలో, పెద్ద పెద్ద కంపెనీలతో మాట్లాడి జిల్లాకు పెట్టుబడులు వచ్చేలా చేయడంలో అహర్నిశలు శ్రమిస్తున్నారని జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ నాయకత్వంలో అధికారులందరూ సమన్వయంతో కష్టపడుతున్నారనీ, జాతీయ రహదారులను అనుసంధానిస్తూ (లింక్ రోడ్ల ద్వారా) వెనుకబడిన ప్రాంతాలను సైతం అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి గారు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారని చెప్పారు. ?తీవ్రమైన ఎండను సైతం లెక్కచేయకుండా, పెద్ద సంఖ్యలో తరలివచ్చి తమను ఆదరించి, ఆశీర్వదించిన మహిళలకు, అక్కచెల్లెమ్మలకు మంత్రి మరొకసారి పేరుపేరునా శిరస్సు వంచి పాదాభివందనాలు తెలియజేస్తున్నానన్నారు. అనకాపల్లి పార్లమెంటు సభ్యులు సీఎం రమేష్ మాట్లాడుతూభారతదేశం, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పథంలో దూసుకుపోతున్నాయి ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వ సహకారంతో భారతదేశంతో పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కూడా అభివృద్ధి పథంలో వేగంగా దూసుకుపోతోందని స్పష్టం చేశారు. ప్రధానిగా నరేంద్ర మోదీ విజయవంతంగా 12 సంవత్సరాల కాలాన్ని పూర్తి, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన పూర్తి చేసుకుందని అన్నారు. 2014కు ముందు దేశంలో 90,000 కిలోమీటర్లుగా ఉన్న జాతీయ రహదారులు, ఈనాడు ఎన్డీయే ప్రభుత్వ హయాంలో దాదాపు 2 లక్షల కిలోమీటర్లకు చేరాయని తెలిపారు. జీరో బ్యాలెన్స్ ఖాతాల ద్వారా దేశంలో 55 కోట్ల మందికి జన్ ధన్ బ్యాంక్ ఖాతాలను తెరిపించి, ప్రభుత్వ సాయాన్ని నేరుగా (డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్ఫర్) లబ్ధిదారుల ఖాతాల్లోకే జమ చేసిన ఘనత ప్రధాని మోదీదే అన్నారు. గత రెండేళ్ల కాలంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సుమారు రూ. 23 లక్షల కోట్ల విలువైన అభివృద్ధి పనులు జరిగాయని, ఇందులో భాగంగా కేవలం ఒక్క అనకాపల్లి జిల్లాకే రూ. 4 నుండి 5 లక్షల కోట్ల అభివృద్ధి నిధులు రావడం గర్వకారణమని, దేశంలో ఏ పార్లమెంట్ లేదా జిల్లాకు జరగని విధంగా ఇక్కడ డబుల్ ఇంజన్ సర్కార్ వల్ల అభివృద్ధి సాధ్యపడిందని చెప్పారు. 2014కు ముందు దేశంలో కేవలం 50 విమానాశ్రయాలు మాత్రమే ఉండగా, నేడు వాటి సంఖ్య 167కు పెరిగిందని, 'ఉడాన్' పథకం ద్వారా సామాన్య ప్రజలు సైతం విమాన ప్రయాణం చేసేలా రవాణా రంగాన్ని అందుబాటులోకి తెచ్చారన్నారు. గతంలో రైల్వే రంగానికి కేవలం రూ. 25,000 కోట్ల వార్షిక బడ్జెట్ ఉండగా, నేడు ప్రధాని మోదీ దానిని రూ. 2,65,000 కోట్లకు పెంచి రైల్వేల ఆధునీకరణకు పునాది వేశామన్నారు. అమరనాథ్ యాత్ర, చార్‌ధామ్ యాత్రల ఆధునీకరణతో పాటు అయోధ్యలో భవ్య రామమందిర నిర్మాణం దేశ సంస్కృతి, పర్యాటక రంగాల అభివృద్ధిలో భాగమేనని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తి, కొణతాల రామకృష్ణ, కే ఎస్ ఎన్ ఎస్ రాజు, సుందరపు విజయ్ కుమార్, పంచకర్ల రమేష్ బాబు, ఎమ్మెల్సీ వేపాడచిరంజీవి రావు తదితరులు కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలనలో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో అధికారులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





## ఈనెల 19న రెండేళ్ల నమ్మకం, సంక్షేమం అభివృద్ధి కార్యక్రమం : విశాఖ జిల్లా కలెక్టర్

**ఒకటి తరువాయి** గూగుల్ డేటా సెంటర్ సీఐఐ సమ్మిట్,విశాఖ ఎకనామిక్ రీజియన్, భోగాపురం ఎయిర్పోర్ట్ కు రోడ్ల అనుసంధానం, సాఫ్ట్వేర్ కంపెనీలు ఏర్పాటు, తదితర అంశాలపై ఆడియో వీడియో ప్రజెం టేషన్ చేయడానికి వీలుగా ఏర్పాటు చేయాలని సూచించారు. రెండు వేలమంది కి పైగా ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొంటారు కనుక అందుకు అనుగుణంగా సీటింగ్, డయాస్,మైక్ సిస్టమ్, త్రాగు నీరు, టాయిలెట్లు, పార్కింగ్, ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. ఈ పర్యటనలో డీసీపీ విజయ మణికంఠ, ఆర్డీవో దిలీప్ చక్రవర్తి, డిప్యూటీ కలెక్టర్ రమణ, పి డి ఆర్ డి ఏ లక్ష్మీ పతి, డీఎస్ఓ భాస్కరరావు పాల్గొన్నారు. అనంతరం యోగాంధ్ర కార్యక్రమ నిర్వహణ ఏర్పాట్లను కలెక్టర్ , జాయింట్ కలెక్టర్ పరిశీలించారు. ప్రపంచ యోగ దినోత్సవం సందర్భంగా ఈనెల 21 న బీచ్ రోడ్ లోని కాళికా మాత ఆలయం వద్ద జరిగే యోగాంధ్ర కార్యక్రమ నిర్వహణకు విస్తృత ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే కూటమి ధ్యేయం : టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా

**ఒకటి తరువాయి** నాయకులు, కార్యకర్తల నుంచి వినతులు స్వీకరించారు. వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన వారు తమ సమస్యలు, వినతులను పల్లా దృష్టికి తీసుకురాగా, వాటిని ఓపికగా విన్న ఆయన సంబంధిత అంశాలపై సానుకూలంగా స్పందించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, వాటి పరిష్కారం కోసం అవసరమైన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా భరోసా ఇచ్చారు.

## పీహెచ్‌సీని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా క్షయ, లెప్రసీ నియంత్రణ అధికారి డాక్టర్ రమేష్

**ఒకటి తరువాయి** పరిశీలి ంచారు. రోగులందరికీ మందులు, పౌష్టికాహారం సక్రమంగా అందుతున్నాయా లేదా అని ఆరా తీశారు. ?ఈ తనిఖీలో ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ దీపికా, జిల్లా ప్రోగ్రాం కోఆర్డినేటర్ శ్రీనివాస్, టీబీ యూనిట్ సీనియర్ ల్యాబ్ సూపర్‌వైజర్ వి.వీరబ్రహ్మం, సిబ్బంది సురేష్, అనూష, కృష్ణ, మణికంఠ, డీపీఎంఓ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ

## ప్రిన్సిపల్ సెక్రెటరీ సుడిగాలి పర్యటన : ఏం ఏం నాయక్



**ఏ ఎస్ ఆర్ జిల్లా పాడేరు / అరకు వ్యాలీ , జూన్ 17 ( మనం న్యూస్ ) :** గిరిజన సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ (ప్రధాన కార్యదర్శి),ఏం ఏం నాయక్,ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి ఆదిత్య వర్మ బుధవారం అరకు లోయ మండలం మాడగడ పంచాయతీలోని చంపాగూడ గ్రామంలో విస్తృతంగా పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా గ్రామంలోని కాఫీ సెకండరీ నర్సరీ, బేబీ పల్పర్ మెషిన్, డ్రైయింగ్ యార్డులు (కాఫీ ఆరబెట్టే స్థలాలు), మరియు కాఫీ కన్సాలిడేషన్ ప్లాంటేషన్‌లను వారు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కాఫీ అభివృద్ధి పనుల పురోగతిని సమీక్షించిన అధికారులు, రైతులతో మరియు సంబంధిత అధికారులతో ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలను, అనుభవాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాఫీ బోర్డు అసిస్టెంట్ డైరెక్టర్ (ఘాణ), ఫీల్డ్ కోఆర్డినేటర్ (ఖీజ), క్లస్టర్ లెవెల్ వర్కర్లు (జూఔం) మరియు స్థానిక రైతులు పాల్గొన్నారు. కాఫీ ఉత్పాదకతను పెంచేందుకు, రైతులకు అవసరమైన సాంకేతిక సహాయాన్ని అందించేందుకు నిరంతరం కృషి చేయాలని ఈ సందర్భంగా ఉన్నతాధికారులు సిబ్బందిని ఆదేశించారు. డుంబిరిగుడ మండలంలో గల వీడివి కేంద్రాన్ని పరిశీలించి డిపిఎం మరియు ఏపీఎంతో మాట్లాడి మార్కెట్ లింకేజ్ వివరాలను అడిగి తెలుసుకుని పలు సూచనలను చేశారు. అరకు వేలి గురుకులం, యూత్ ట్రైనింగ్ సెంటర్,స్పోర్ట్స్ స్కూల్ను పరిశీలించి స్కూల్ బాగోగులను గురుకులం ఓ ఎస్డిని, డి డి ట్రైబల్ వెల్ఫేర్ వారినిఅడిగి తెలుసుకున్నారు స్కూలు సంబంధించి అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి పిల్లల వసతి సౌకర్యాలకు సంబంధించి ఓఎస్టీ గురుకులం,డిడి ట్రైబల్ వారికి వెల్ఫేర్ వారికి పలు సూచనలు చేశారు. అలాగే అరకు మ్యూజియం పరిశీలిస్తూ టికెట్ ధరలు టూరిస్టులు వచ్చినప్పుడు వారికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు సంబంధిత అధికారులతో చర్చించి టూరిస్టులకు ఎటువంటి లోటు పార్టీ లేకుండా మ్యూజియం యొక్క ఆవశ్యకతలు వివరించి వారిని సంతోషపరిచి విధంగా మెలగాలని అధికారులకు సూచించారు. ఈ పర్యటనలో రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి ఆదిత్య వర్మ, గురుకులం ఓ ఎస్ డి మూర్తి, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి పిబికె పరిమిల, కాఫీ బోర్డు అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు ఐ టి డి ఏ సిబ్బంది పలువురు పాల్గొన్నారు



# డి.ఎల్.ఎస్.సి.కమిటీ ఐటీడీఏ లో పలువురుపై కుల విచారణ





**పార్వతిపురం, , జూన్ 17 ( మనం న్యూస్ ) :** పార్వతిపురం ఐటీడీఏ కార్యాలయంలో బుధవారం నాడు జిల్లాస్థాయి కుల విచారణ కమిటీ చైర్మన్ ఐ.టి.డి.ఎ. ప్రాజెక్ట్ అధికారి పవర్ స్వప్నిల్ జగన్నాథ్ ఆధ్వర్యంలో పలువురుపై ఎస్టి కుల విచారణ జరిగింది. ఐటీడీఏ పార్వతీపురం అకౌంట్ ఆఫీసర్ గా పని చేస్తున్న ఆవురు దుర్గాప్రసాద్, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు లో ఎగ్జామినర్ గా పనిచేస్తున్న బోత్తాడ శృతి లు పై కుల విచారణ జరిగింది. ఈ డి.ఎల్.ఎస్ .సి.కమిటీ విచారణకు ఫిర్యాదుదారులైన ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వాభ యోగి, మంచాల ఈశ్వరరావు, అధ్యక్షులు మన్యం గిరిజన సేవా సంఘం మరియు ఐటీడీఎస్ గిరిజన స్వచ్ఛంద సంస్థ జాయింట్ సెక్రెటరీ. మువ్వల పుష్పా రాజ్, గిరిజన సమైక్య దుక్క సీతారాం తదితరులు హాజరవ్వడం జరిగింది. గిరిజన కులధృకరణ పత్రాలతో చలామనవుతున్న నకిలీ గిరిజనులు (గిరిజనేతరులు)ను మాత్రం ఎట్టి పరిస్థితుల్లోనూ విడిచి పెట్టేది లేదని గిరిజన సంఘ నాయకులు పత్రికా ముఖంగా తెలిపారు.

# జూన్ 1 రీజినల్ జాయింట్ డైరెక్టర్గా సదారావు



**విశాఖపట్నం , జూన్ 17 ( మనం న్యూస్ ) :** సమాచార పౌర సంబంధాల శాఖ జోన్ - 1 రీజనల్ జాయింట్ డైరెక్టర్ గా కె.సదారావు బుధవారం బాధ్యతలు స్వీకరించారు.విశాఖపట్నం జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారిగా పనిచేస్తున్న సదారావుకు ప్రభుత్వం జాయింట్ డైరెక్టర్ గా పదోన్నతి కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. రీజినల్ జాయింట్ డైరెక్టర్ తో పాటు విశాఖ జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారిగా అదనపు బాధ్యతలు కూడా నిర్వహించాలని ఆ శాఖ డైరెక్టర్ కె.ఎస్. విశ్వనాథన్ ఆదేశాలు జారీ చేశారు. కె .సదారావు 1991లో ఏపీఆర్ఓగా పాడేరులో జాయిన్ అయ్యారు.అనంతరం డివిజనల్ పిఆర్ఓ గా పలుచోట్ల, విఎంసి లో పిఆర్వో గా ,కృష్ణా ,పశ్చిమగోదావరి, జిల్లాల్లో డిపిఆర్ ఓ గా, విజయ వాడ నగరంలో ఏడిగా, నెల్లూరులో ఉపసంచాలకులుగా సమాచార పౌర సంబంధాల శాఖ రాష్ట్ర కార్యాలయంలో ఎ డి గా, డి డి గా పని చేశారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడానికి తన వంతు కృషి చేస్తానని సదారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపరిండెంట్ అన్నమ్మ, కార్యాలయ సిబ్బంది ఇందిర,మోహన రావు, అలీం పాల్గొన్నారు.

# ఘనంగా సామూహిక అక్షరాభ్యాసం



**ఆనందపురం , జూన్ 17 ( మనం న్యూస్ ) :** ఆనందపురం గ్రామ ప్రాథమిక పాఠశాలలో 2026-27 విద్యా సంవత్సరంలో ఒకటవ తరగతిలో ప్రవేశం పొందిన విద్యార్థులకు బుధవారం సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. పైడిరాజు ఆధ్వర్యంలో గ్రామ పురోహితులు సరస్వతి దేవి పూజలు నిర్వహించి చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. విద్యారంభానికి ప్రతీకగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో పిల్లలకు అక్షరాల పరిచయం చేసి ఆశీర్వదించారు. అనంతరం విద్యార్థులకు పుస్తకాలు, చాక్లెట్లు పంపిణీ చేసి వారి విద్యాభ్యాసం విజయవంతంగా కొనసాగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రవీణ, ఉదయరాణి, వరలక్ష్మి, సమగ్ర శిక్ష ప్రత్యేక విద్యా ఉపాధ్యాయులు కలమట శ్రీనివాసరావు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారులకు విద్యపై ఆసక్తి పెంపొందించేలా ఉపాధ్యాయులు పలు సూచనలు చేయగా, తల్లిదండ్రులు కూడా పిల్లల విద్యాభివృద్ధికిసహకరించాలని కోరారు.

# బి ఎన్ డబ్ల్యూ ఆధ్వర్యంలో కళ్ళజోళ్ళ పంపిణీ




**భీమునిపట్నం , జూన్ 17 ( మనం న్యూస్ ) :** భీమిలి నీడి వెల్ఫేర్ ఆధ్వర్యంలో బుధవారం ఉచిత కళ్ళజోళ్ళ పంపిణీ చేసారు. గత నెల 23వ తేదిన సన్ స్కూల్ లో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరంలో 37 మందికి ఉచితంగా శస్త్ర చికిత్సలు చేయించి, అవసరమైన 24 మంది నిరుపేద వృద్ధులకు భీమిలి నీడి వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఉచిత కళ్ళజోళ్ళు అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో భీమిలి నీడి వెల్ఫేర్ అధ్యక్షులు కైతపల్లి శ్రీనివాసరావుతో పాటు బి ఎన్ డబ్ల్యూ సభ్యులు పాల్గొన్నారు.

# రుషికొండ ప్యాలెస్ ను రిసార్టు ప్రజల సందర్శనార్థం వినియోగం..కేబినెట్ సబ్ కమిటీ కీలక ప్రకటన




**విశాఖపట్నం, జూన్ 17 ( మనం న్యూస్ ) :** గత ప్రభుత్వ హయాంలో వివాదాస్పదంగా నిర్మించిన రుషికొండ భవన సముదాయాన్ని (ప్యాలెస్) వందల కోట్ల ప్రజాధనం వృథా కాకుండా, పబ్లిక్ ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ విధానంలో అంతర్జాతీయ స్థాయి లగ్జరీ రిసార్ట్‌గా మార్చాలని, ప్రజల సందర్శనార్థం వినియోగించాలని ప్రాథమిక నిర్ణయించినట్లు మంత్రివర్గ ఉపసంఘం వెల్లడించింది. సుమారు రూ. 450 కోట్ల ప్రజాధనంతో, నిబంధనలను ఉల్లంఘించి నిర్మించిన ఈ రాజప్రాసాదాన్ని కూల్చివేయకుండా, ప్రభుత్వానికి ఆదాయాన్ని సమకూర్చేలా 'హాస్పిటాలిటీ' రంగానికి కేటాయించడమే సముచితమైన మార్గమని కమిటీ అభిప్రాయపడింది.వైజాగ్ వాసుల సెంటిమెంట్‌ను గౌరవిస్తూ ప్రజల సందర్శనార్థం ఒక బ్లాక్‌ను కల్చరల్ లేదా హెరిటేజ్ సెంటర్‌గా ఉంచేలా రూపొందించిన ఈ నివేదికను అంతిమ నిర్ణయం కోసం ముఖ్యమంత్రి అధ్యక్షతన జరిగే కేబినెట్ ముందుకు త్వరలోనే తీసుకెళ్లనున్నట్లు మంత్రివర్గ ఉపసంఘం స్పష్టం చేసింది.వివరాల్లోకి వెళ్తే.. విశాఖపట్నంలోని రుషికొండ భవనాల (ప్యాలెస్) వినియోగం మరియు తదుపరి కార్యాచరణపై రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేబినెట్ సబ్ కమిటీ బుధవారం క్షేత్రస్థాయి పరిశీలన జరిపింది. ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామిలతో కూడిన మంత్రివర్గ ఉపసంఘం భవన సముదాయాన్ని స్వయంగా సందర్శించింది. ఈ పరిశీలనలో పర్యాటక శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అజయ్ జైన్, విశాఖ జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిషోర్, పర్యాటక శాఖకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.మంత్రుల బృందం ప్యాలెస్‌లోని ప్రతి బ్లాక్‌ను, ప్రతి గదిని క్షుణ్ణంగా తనిఖీ చేసింది. భవనాల లోపల అమర్చిన ఖరీదైన టైల్స్, బెడ్స్, ఫర్నీచర్, బాత్ టబ్స్, కమోడ్స్ వంటి అంతర్గత వసతులను, నిర్మాణ శైలిని పరిశీలించింది. అనంతరం భవనాలకు సంబంధించిన మ్యాప్‌లను పరిశీలిస్తూ ఒక్కో బ్లాక్ రూపకల్పన, వాటి ప్రస్తుత స్థితిగతులను పర్యాటక శాఖ ఇంజినీర్ అధికారులను, రెవెన్యూ శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. పర్యటనలో భాగంగా రుషికొండ ప్యాలెస్‌తో పాటు, ఆ పరిసర ప్రాంతాల్లో మరియు బీచ్ రోడ్డుకు ఆనుకుని అందుబాటులో ఉన్న ప్రభుత్వ స్థలాలను కూడా కేబినెట్ సబ్ కమిటీ సభ్యులు క్షేత్రస్థాయిలో పరిశీలిం చారు.ఈ సందర్భంగా భవనాల భవిష్యత్తు వినియోగంపై విశాఖపట్నంలోని యాత్రినివాస్ లో మంత్రుల బృందం పర్యాటక శాఖ స్పెషల్ సీఎస్ అజయ్ జైన్, జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, రెవెన్యూ, పర్యాటక శాఖ అధికారులతో కలిసి సుదీర్ఘంగా సమీక్షించారు.ఈ సందర్భంగా మంత్రుల బృందం మాట్లాడుతూ. భవనాల భవిష్యత్తు వినియోగంపై ప్రజల ప్రయోజనాలు, ప్రభుత్వ అవసరాలను దృష్టిలో ఉంచుకుని అధికారుల నుంచి వివరాలు సేకరించినట్లు తెలిపింది. ఇప్పటికే ప్రఖ్యాత సంస్థలతో చర్చించామని, ప్రజాభిప్రాయాన్ని కూడా సేకరించామని పేర్కొన్నారు. ప్రజల నుండి పిచ్చాసుపత్రి, మ్యూజియం, ప్లానిటోరియం, కల్చరల్ హెరిటేజ్ సెంటర్, స్టేట్ గెస్ట్ హౌస్‌గా మార్చాలని, కొందరు కూల్చివేయాలని కూడా విభిన్న అభిప్రాయాలు వచ్చాయన్నారు. ప్రజాధనం ఎలా వృథా చేశారో చూపించడానికి టికెట్ పెట్టి ప్రజలను, స్కూల్ పిల్లలను సందర్శనకు అనుమతించాలని కొందరు కోరారన్నారు.కానీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు బాధ్యతగా ఆలోచించారని పేర్కొన్నారు. ఈ ప్రాపర్టీ మినిమం మెయింటెనెన్స్‌కే నెలకు రూ. 25 లక్షలు, దాని లావిష్‌నెస్‌ను అలాగే మెయింటెన్ చేయాలంటే దాదాపు రూ. 1.5 కోట్లు అవుతుందని తెలిపారు. కాబట్టి మెజార్టీ అభిప్రాయం మేరకు దీనిని 'రిసార్ట్' (హాస్పిటాలిటీ) గా కొనసాగించడమే సముచితమని జీఓఎం భావిస్తోందన్నారు. ఈ ప్యాలెస్‌ను అంతర్జాతీయ స్థాయి రిసార్ట్‌గా మార్చే క్రమంలో ఇప్పటికే తాజ్, టాటా, ఫెమా, లీలా, ఎట్మోస్ఫియర్ కోర్ వంటి పలు దిగ్గజ సంస్థలు ఆసక్తి చూపించాయని మంత్రులు వెల్లడించారు. అయితే రుషికొండ కింద ఉన్న భూమి కూడా ఇస్తే కలిపి డెవలప్ చేస్తామని అడిగారన్నారు. త్వరలోనే అధికారిక నోటిఫికేషన్ ఇచ్చి, ఆసక్తి గల సంస్థలను ఆహ్వానిస్తామన్నారు. నిబంధనల ప్రకారం ఎలిజిబులిటీస్, రిక్వెస్ట్ ఫర్ క్వాలిఫికేషన్ పరిశీలించి, మినిమం క్వాలిఫికేషన్స్ మరియు టైమ్ ఫ్రేమ్ పెట్టి కేటాయిస్తామన్నారు. మంత్రివర్గ ఉపసంఘం సిఫారసులు మాత్రమే చేస్తుందిని, తాము నిర్ణేతలం కాదని, ఈ ప్రతిపాదనలను సీఎంకు వివరించి కేబినెట్ ద్వారా అంతిమ నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేశారు. సంస్థలకు తమ అభిప్రాయాన్ని చెప్పి 10-15 రోజుల్లో సమగ్ర డీపీఆర్‌లతో రమ్మని కోరతామన్నారు. రుషికొండ వైజాగ్ వాసులకు ఎంతో అనుబంధం ఉన్న ప్రాంతం కాబట్టి, ప్రైవేట్ సంస్థలకు ఇచ్చినా ఒక బ్లాక్‌ను కల్చర్ లేదా హెరిటేజ్ సెంటర్‌గా మార్చి ప్రజల సందర్శనార్థం ఉంచాలని యోచిస్తున్నట్లు తెలిపారు.ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ. "వివిధ దశల్లో దాదాపు రూ.450 కోట్ల ప్రజాధనంతో ఈ ప్యాలెస్ నిర్మాణం జరిగింది. ఈ భవనంలో కేవలం ఒక బాత్‌రూమ్ సైజే 21/21 ఫీట్లు (450 చదరపు అడుగులు) ఉంది. గత ప్రభుత్వ అధినేత సామాన్యుడికి ఒక సెంట్ స్థలంలో 270 చదరపు అడుగుల ఇల్లు ఇస్తామని చెప్పి, తన బాత్‌రూమ్ కోసం ఇద్దరు సామాన్యులు ఉండే సైజులో కట్టించుకోవడం దుర్మార్గం. జగన్ మోహన్ రెడ్డి తన సొంత డబ్బులతో ప్రైవేట్‌గా కట్టుకుంటే మాకేం అభ్యంతరం లేదు, కానీ ప్రజాధనంతో ఇంత విలాసమా? ఎంట్రీలో మార్బుల్ డిజైన్స్ కోసం చదరపు అడుగుకు రూ.6,450 ఖర్చు చేశారు. బాత్‌రూమ్ ధర అక్షరాలా రూ.12 లక్షలకు పైమాటే, అందులోని కమోడ్ విలువ రూ.4-5 లక్షలు ఉంటుంది. ఎన్నో స్టార్ హోటళ్లు చూశాను కానీ ఈ స్థాయి విలాసాలు ఎక్కడా చూడలేదు.హరిత రిసార్ట్ స్థానంలో కడుతున్నట్లు కోర్టులకు తప్పుడు పత్రాలు సమర్పించి తప్పుదోవ పట్టించారు. భవన నిర్మాణంలో భారీ డీవియేషన్స్ ఉన్నాయని, వేరే చోట కట్టారని కమిటీ నివేదికలో స్పష్టంగా ఉంది. దురదృష్టవశాత్తు ఆ కమిటీ రిపోర్ట్ సబ్మిట్ చేసే నాటికి ఛైర్మన్ చనిపోయారు. బెటర్ ఐడియాలతో ఎవరైనా వస్తే సాధ్యాసాధ్యాలు పరిశీలిస్తాం. గత ప్రభుత్వంలా నిబంధనలు ఉల్లంఘించే ఆలోచన మాకు లేదు. వృథా అయిన ప్రజాధనాన్ని ఎలా రికవరీ చేసుకోవాలో ప్రభుత్వం ఆలోచిస్తుంది. రుషికొండ కాంట్రాక్టర్‌కు జరిగింది రుషికొండ పనుల చెల్లింపులు కాదు, అవి ఆ కాంట్రాక్టర్ చేసిన వేరే ఇతర పనుల చెల్లింపులని గమనించాలి. తప్పులను ప్రభుత్వం ఎట్టిపరిస్థితుల్లోనూ క్షమించదు." అన్నారు.పర్యాటక మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ."గత ప్రభుత్వం 58 గదులున్న హరిత రిసార్ట్స్‌ను కూల్చివేసే నాటికి దాని ద్వారా ఏపీటీడీసీ కి ఏడాదికి రూ.7.5 కోట్ల ఆదాయం వచ్చేది. దానిని పడగొట్టడం వల్ల డిపార్ట్‌మెంట్ తీవ్రంగా నష్టపోయింది. చివరకు బ్యాంక్ లోన్‌లకు వెళ్లి నిర్వహణకు డబ్బులు తెచ్చుకునే పరిస్థితి తెచ్చారు. జీవోలో 'రీడెవలప్‌మెంట్' అని పేర్కొని, నిబంధనలు అతిక్రమించి రాజప్రాసాదాన్ని నిర్మించుకున్నారు. దీనిని కూల్చివేయడం సరికాదు, పబ్లిక్ ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ విధానంలో సమర్థవంతంగా నిర్వహించగల సంస్థకు బాధ్యతలు అప్పగిస్తాం. నియంత్రణ మాత్రం ప్రభుత్వానిదే ఉంటుంది. దీని ద్వారా హరిత రిసార్ట్ పూర్వ వైభవాన్ని నిలబెట్టడంతో పాటు, ప్రాపర్టీని ప్రొటెక్ట్ చేస్తాం మరియు ప్రభుత్వానికి ఆదాయం వచ్చేలా చూస్తాం. పూర్తి సమాచారంతో ఈ నివేదికను సీఎం చంద్రబాబునాయుడుకు సమర్పిస్తాం." అని వెల్లడించారు.సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలాశ్రీ బాలవీరాంజనేయ స్వామి మాట్లాడుతూ.. "గత ప్రభుత్వం పర్యాటక శాఖ భూములను నాశనం చేసింది. శంకుస్థాపన రాయి మీద 'రీడెవలప్‌మెంట్ రిసార్ట్' అని రాసి, లోపల ప్యాలెస్ కట్టి ప్రజలను వంచించారు. ఇడుపులపాయ, బెంగళూరు, తాడేపల్లి, లోటస్ పాండ్ ల మాదిరి కాకుండా ప్రభుత్వ ధనంతో ప్యాలెస్ కట్టుకోవాలని ఉందని ధైర్యంగా చెప్పుకోలేక దొంగచాటుగా కట్టారు. ఇద్దరు పేదలకు ఇచ్చే ఇళ్ల సైజులో బాత్‌రూమ్, 11 ఇళ్లు కట్టే స్థలంలో బాత్‌టబ్ పెట్టారు. గత ప్రభుత్వానిది విధ్వంసక పాలన. వారు 'ప్రజావేదిక'ను కూల్చినట్లు మేము దీనిని కూల్చివేయము. ప్రజాధనాన్ని వారు దుర్వినియోగం చేస్తే, మేము సద్వినియోగం చేస్తాం. సామాన్య ప్రజలకు, ప్రకృతి ప్రేమికులకు రుషికొండ ప్యాలెస్ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటాం." అని అన్నారు.ఈ క్షేత్రస్థాయి పర్యటన మరియు సమీక్ష ఆధారంగా పూర్తి స్థాయి వివరాలతో కూడిన సమగ్ర నివేదికను త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పిం చనున్నట్లు కేబినెట్ సబ్ కమిటీ వెల్లడించింది. సమావేశంలో పర్యాటక శాఖ ఈఈ ఈశ్వరయ్య, ఈడీ శేషగిరి రావు, సీఆర్ జెడ్ అధికారులు, భీమిలీ ఆర్డీవో, డీవీఎం జగదీష్, డీటీవో కళ్యాణి పాల్గొన్నారు.

## దేవరాపల్లిలో యువతి మృతి - పోలీసులు కేసు నమోదు



**దేవరాపల్లి , జూన్ 17 ( మనం న్యూస్ ):** చోడవరం మండలం అంబెరపురం గ్రామానికి చెందిన కోడూరు దివ్య (26) మంగళవారం దేవరాపల్లిలోని అమ్మమ్మ ఇంట్లో మృతి చెందింది. విశాఖపట్నంలో బంగారం దుకాణంలో పని చేస్తున్న దివ్య, వారం రోజుల క్రితం తల్లిదండ్రులతో కలిసి దేవరాపల్లి వచ్చింది. మంగళవారం సాయంత్రం ఇంట్లో ఒంటరిగా ఉన్న సమయంలో చున్నీతో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది.కుటుంబ సభ్యులు వెంటనే గమనించి ఆసుపత్రికి తరలించినా ఫలితం లేకుండా పోయింది. ప్రేమ వ్యవహారం కారణంగా మనస్తాపానికి గురై ఆత్మహత్య చేసుకుందని కుటుంబ సభ్యులు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మరణంపై తమకు ఎలాంటి అనుమానాలు లేవని కూడా తెలిపారు.దేవరాపల్లి ఎస్ఐ సత్యనారాయణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## నేడు కూటమి ప్రభుత్వం రెండేళ్ల విజయోత్సవ ఆత్మీయ సమావేశం



**గాజువాక , జూన్ 17 ( మనం న్యూస్ ):** కూటమి ప్రభుత్వం విజయవంతంగా రెండేళు పూర్తి చేసుకున్న సందర్భంగా, టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు గారి ఆధ్వర్యంలో గురువారం ఆత్మీయ సమావేశం నిర్వహించబడుతుందనీ క్యాంప్ కార్యాలయం నుండి ప్రకటన విడుదల చేశారు. గాజువాక కనితి రోడ్ లో నిర్వహించి ఈ సమావేశానికి గాజువాక నియోజకవర్గ కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# కొత్తపల్లిలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలలో భాగంగా"ఆరోగ్యకరమైన వృద్ధాప్యం కోసం యోగా"

**జి మాడుగుల , జూన్ 17 ( మనం న్యూస్ ):** కొత్తపల్లి జలపాతంలో జరుగుతున్న యోగ కార్యక్రమం వల్ల ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో యోగా ఎంతో కీలక పాత్ర పోషిస్తుందని, ముఖ్యంగా వృద్ధాప్యంలో వచ్చే అనారోగ్య సమస్యలను అధిగమించడానికి యోగా ఎంతో దోహదపడుతుందని రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఏం ఏం నాయక్ పేర్కొన్నారు. బుధవారం ఉదయం జి మాడుగుల, మండలం కొత్తపల్లిలో జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో "యోగా ఫర్ హెల్తీ ఏజింగ్" (ఆరోగ్యకరమైన వృద్ధాప్యం కోసం యోగా) కార్యక్రమానికి జ్యోతి ప్రజ్వలతో యోగా వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఎంఎం నాయక్ మాట్లాడుతూ ఈ యోగా కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక గ్రామస్తులు ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, యువకులు విద్యార్థులు అధిక సంఖ్యలో విచ్చేసారని, వారి ఆరోగ్యం బాగుండాలంటే ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో యోగాను ఒక భాగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులకు యోగాను అలవాటు చేయడం ద్వారా వారిలో శారీరక దృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతత, క్రమశిక్షణ, మరియు వ్యక్తిత్వ వికాసం పెంపొందుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ విధమైన కార్యక్రమాలను చక్కగా రూపకల్పన చేసినందుకు జిల్లా కలెక్టర్‌కు, జిల్లా యంత్రాంగానికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ప్రకృతి ఒడిలో జరిగిన ఈ బహిరంగ యోగా ప్రదర్శనలో స్థానిక పాఠశాలలకు చెందిన వందలాది మంది విద్యార్థులు తమ పాఠశాల యూనిఫారాలు ధరించి ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. వారితో పాటు స్థానిక ప్రజలు, యోగా ప్రేమికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్న వారితో కలసి వివిధ ఆసనాలను ప్రదర్శించారు. కొత్తపల్లి జలపాతం వద్ద ప్రకృతి యోగా వేడుకలు,యోగాతోనే ఆరోగ్యకరమైన జీవనం. ప్రకృతి ఒడిలో, ప్రశాంత వాతావరణంలో యోగ చేయడం వల్ల శారీరక దృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతత లభిస్తుందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. కొత్తపల్లి జలపాతం సమీపంలో జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఆరోగ్యకరమైన వృద్ధాప్యం ( హెల్తీ ఏజింగ్ ) కోసం "ప్ర పెద్ద సంఖ్యలో విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు. ప్రకృతి యోగాను ప్రదర్శించడానికి అందరం ఇక్కడ ఈ యోగ కార్యక్రమానికి ముందుగా రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ వారికి, జిల్లా కలెక్టర్ వారికి, జాయింట్ కలెక్టర్ వారికి, ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలకు అధికారులకు యోగ కార్యక్రమనికి ఆహ్వానిస్తూ ప్రారంభ పలుకులు పలికిన యోగా నోడల్ అధికారి, ఐటిడి ప్రాజెక్టు అధికారి





ఆదిత్య వర్మ మాట్లాడుతూ కొత్తపల్లి జలపాతం వద్ద, జాలువారే జలాల మధ్య యోగ కార్యక్రమంలో సమావేశమయ్యామని పేర్కొంటూ, అందరి ఉమ్మడి భాగస్వామ్యంతోనే ఈ కార్యక్రమం విజయవంతం అవుతుందని, ప్రతి ఒక్కరూ యోగాను తమ జీవితంలో అలవర్చుకోవాలని అయన కోరారు.ఈ యోగ కార్యక్రమం ఉద్దేశించి జిల్లా జాయింట్ కలెక్టర్ తిరుమాని శ్రీ పూజ కొత్తపల్లి జలపాతం సమీపంలో, చక్కటి జలపాతాల శబ్దాల మధ్య, ప్రశాంతమైన వాతావరణంలో ఈ రోజు ప్రకృతి యోగా కార్యక్రమాన్ని జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. కేవలం ఈ ఒక్క రోజుతోనే ముగించకుండా, రాబోయే రోజుల్లో, నిత్య జీవితంలో ప్రతి ఒక్కరూ యోగాను క్రమం తప్పకుండా అలవాటు చేసుకోవాలని ఆమె సూచించారు.?జిల్లా కలెక్టర్ నిషాంతి. టి వారు మాట్లాడుతూ యోగా అనేది భారతీయ సంస్కృతి ప్రపంచానికి అందించిన అమూల్యమైన బహుమతి అని కొనియాడారు. పచ్చని అడవులు, జలపాతాల మధ్య చల్లని వాతావరణంలో యోగా చేయడం వల్ల మనస్సుకు ప్రశాంతత, శరీరానికి ఉత్సాహం, జీవితానికి కొత్త శక్తి లభిస్తుందని వివరించారు. యోగా ఆరోగ్యాన్ని కాపాడటంతో పాటు ఒత్తిడి, ఆందోళన మరియు అనేక రకాల జీవనశైలి వ్యాధులను దూరం చేయడానికి ఎంతగానో సహాయపడుతుందని పేర్కొన్నారు. ముఖ్యంగా యువత, మహిళలు, విద్యార్థులు ప్రతిరోజూ కొన్ని నిమిషాలు యోగా కోసం కేటాయించి ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవాలని, మన జిల్లాను ఆరోగ్యకరమైన మరియు హరిత జిల్లాగా తీర్చిదిద్దడానికి అందరూ సహకరించాలని పిలుపునిచ్చారు.?ఈ కార్యక్రమంలో ఐటిడిఏ పరిపాలన అధికారి హేమలత, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి పిబికె పరిమళ, పిడి డిఆర్డిఏ మురళి, గురుకులం ఓ ఎస్ డి మూర్తి, సిపిఓ ప్రసాద్ రావు, డిఎల్పిఓ పి ఎస్ కుమార్, ఈ ఈ ఆర్డబ్ల్యూఎస్ అధికారి, వ్యవసాయ శాఖ అధికారి, ఏపీ ఎమ్ఐపి అధికారి, ఇతర జిల్లా జిల్లా అధికారులు, వందలాది మంది విద్యార్థులు, గ్రామస్తులు తదితరులు పాల్గొని, జలపాతం సమీపంలో యోగాసనాలను ప్రదర్శించి ప్రకృతి యోగా ప్రాముఖ్యత చాటి చెప్పారు. యోగా కార్యక్రమానంతరం జిల్లా కలెక్టర్ జాయింట్ కలెక్టర్ ప్రాజెక్ట్ అధికారి జిల్లా అధికారులు సంయుక్తంగా కొత్తపల్లి జలపతి ప్రాంగణంలో మొక్కలను నాటారు.

# మండల సోషల్ మీడియా అధ్యక్షుడిగా మతికాన

**ఆనందపురం , జూన్ 17 ( మనం న్యూస్ ):** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆనందపురం మండల సోషల్ మీడియా అధ్యక్షుడిగా మతికాన నారాయణరావును నియమించారు. పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, భీమిలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ చిన్న శ్రీను, సిరి సహస్ర, మండల పార్టీ అధ్యక్షుడు బంక సత్యం ఆధ్వర్యంలో ఈ నియామకం జరిగినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. ఈ సందర్భంగా మతికాన నారాయణరావు మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి కీలక బాధ్యతలు అప్పగించిన పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ సిద్ధాంతాలను, కార్యక్రమాలను సోషల్ మీడియా ద్వారా ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని తెలిపారు. అలాగే భీమిలి నియోజకవర్గ సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావుతో పాటు ఆనందపురం మండల పార్టీ నాయకులు, కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. మండల సోషల్ మీడియా అధ్యక్షుడిగా మతికాన నారాయణరావు నియామకంపై పార్టీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు అభినందనలు తెలిపారు. పార్టీ బలోపేతానికి ఆయన సేవలు మరింత ఉపయోగపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.



## చిన్నారి కోసం ప్రభుత్వం ప్రత్యేక చొరవ

**అమరావతి , జూన్ 17 ( మనం న్యూస్ ) :** కాకినాడ జిల్లా తుని మండలం సీహెచ్ అగ్రహారంలో అదృశ్యమైన చిన్నారి జ్ఞానేశ్వరి కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుని, గాలింపు చర్యలు ముమ్మరం చేస్తోందని హోం మంత్రి వంగలపూడి అనిత తెలిపారు. బుధవారం ఆమె గ్రామాన్ని సందర్శించి.. చిన్నారి తల్లిదండ్రులు గణేశ్, భవానీలను పరామర్శించి ఓదార్చారు. పాప ఆచూకీ కోసం ప్రభుత్వం అన్ని విధాలా కృషి చేస్తోందని, కుటుంబానికి అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యుడు సానా సతీశ్‌బాబుతో కలిసి కుటుంబ సభ్యులతో మాట్లాడిన హోంమంత్రి, ఎవరి మీదైనా అనుమానాలు ఉంటే నిర్భయంగా పోలీసులకు తెలియజేయాలని సూచించారు. అనంతరం ఎస్పీ జి.బిందుమాధవ్, పెద్దాపురం డీఎస్పీ ఏబీజీ తిలక్, స్థానిక పోలీసు అధికారులతో హోంమంత్రి ప్రత్యేకంగా సమావేశమై కేసు పురోగతిపై సమీక్షించారు. కేసులోని అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఆ తర్వాత మీడియాతో హోంమంత్రి మాట్లాడుతూ చిన్నారి జ్ఞానేశ్వరి ఆచూకీ కోసం పోలీసులు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్నారని తెలిపారు. 'ఈ కేసుపై నేను రోజూ కాకినాడ ఎస్పీతో మాట్లాడి వివరాలు తెలుసుకుంటున్నాను. ప్రభుత్వం అందుబాటులో ఉన్న అన్ని వనరులను వినియోగిస్తోంది. పాప క్షేమంగా లభించే వరకు గాలింపు చర్యలు కొనసాగుతాయి' అని తెలిపారు. కాగా, ఈ ఘటనపై ప్రజల్లో ఆందోళన కలిగించేలా వదంతులు, తప్పుడు కథనాలు ప్రచారం చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వం వెనుకాడదని హెచ్చరించారు.

# మరణం నుంచి తప్పించుకున్న గిరిజనులు..మృత్యువాత పడ్డ 57 మేకలు

**- వర్షం కోసం ఎదురుచూస్తే... పిడుగు రూపంలో విరుచుకుపడ్డ ప్రకృతి**
**- జీవనాధారాన్ని ఛిద్రము చేసిన పిడుగు.. రూ.10 లక్షల నష్టం**
**- పాకలో చేరిన మేకలపై పిడుగు బీభత్సం..ఆరు కుటుంబాలకు తీరని నష్టం**



**పోలవరం జిల్లా, (చింతూరు, వి ఆర్ పురం ) , జూన్ 17 ( మనం న్యూస్ ) :** ఎండల తీవ్రతతో అల్లాడిపోతున్న గిరిజనులు "దేవుడా వర్షాలు కురిపించు" అని ప్రార్థిస్తుండగా, అదే వర్షం పిడుగు రూపంలో విరుచుకుపడి ఆరు కుటుంబాల జీవనాధారాన్ని ఛిద్రము చేసింది. పోలవరం జిల్లా వి.ఆర్.పురం మండలం రామవరం గ్రామ పంచాయతీ పరిధిలోని కొప్పల్లి గ్రామ సమీపంలో బుధవారం చోటుచేసుకున్న ఈ ఘటన స్థానికులను తీవ్ర విషాదంలో ముంచెత్తింది. మధ్యాహ్నం మూడు గంటల సమయంలో కొప్పల్లి--శబరిరాయిగూడెం శివారు ప్రాంతంలోని శబరి నది తీరంలో ఒక్కసారిగా మబ్బులు కమ్ముకుని భారీ గాలులు, ఉరుములతో కూడిన వర్షం ప్రారంభమైంది. ఆ సమయంలో మేత మేస్తున్న మేకలు భయంతో సమీపంలోని ఒక పూరిపాకలోకి చేరాయి. కొద్దిసేపటికే ఆ ప్రాంతంలో భారీ శబ్దంతో పిడుగు పడటంతో పాకలో ఉన్న 57 మేకలు అక్కడికక్కడే మృతి చెందాయి. పిడుగు పడే కొద్ది క్షణాల ముందు అదే పాకలో కూర్చొని మాట్లాడుకుంటున్న పలువురు గిరిజనులు భయంతో బయటకు పరుగులు తీశారు. సుమారు వంద మీటర్ల దూరం వెళ్లిన తర్వాత వెనక్కి తిరిగి చూసే సరికి తమ కళ్లముందే మేకలు నేలకొరిగి ఉండటాన్ని చూసి షాక్‌కు గురయ్యారు. "మేము కూడా అక్కడే ఉండిపోయి ఉంటే మా ప్రాణాలు కూడా పోయేవి. దేవుడి దయ వల్లే బయటపడ్డాం" అని బాధితులు కన్నీటి పర్యంతమయ్యారు. ఈ ప్రమాదంలో కొప్పల్లి గ్రామానికి చెందిన కారం మరయ్య, సీతారామయ్య, సీతయ్య, ఉయిక లక్ష్మయ్య, సరియం లక్ష్మయ్య, ఆసు చిన్నమ్మి కుటుంబాలకు చెందిన మొత్తం 57 మేకలు మృతి చెందాయి. వీటి విలువ సుమారు రూ.10 లక్షల వరకు ఉంటుందని గ్రామస్తులు తెలిపారు. ఒకే గ్రామంలో ఒక్కసారిగా 57 మేకలు మృతి చెందడంతో గ్రామమంతా విషాద ఛాయలు అలుముకున్నాయి. ఇప్పటికే వరదలు, ప్రకృతి విపత్తులతో ఇబ్బందులు పడుతున్న గిరిజన కుటుంబాలకు ఈ ఘటన మరింత దెబ్బతీసింది. మేకల పెంపకమే ప్రధాన జీవనాధారంగా ఉన్న ఈ కుటుంబాలకు ప్రభుత్వం తక్షణ ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.



# మోటిసన్స్ జ్యువెలర్స్ లిమిటెడ్, కేటాయింపుదారుల నుండి క్యూఐపి, ఎఫ్‌పిఐలు మరియు ఏఐఎఫ్‌ల ద్వారా రూ. 150 కోట్లు సమీకరించింది

**విశాఖపట్నం , జూన్ 17 ( మనం న్యూస్ ) :** ఆభరణాల పరిశ్రమలో అభివృద్ధి చెందుతున్న సంస్థ అయిన మోటిసన్స్ జ్యువెలర్స్ లిమిటెడ్ (బిఎస్ఇ: 544053, ఎన్ఎస్ఇ: మోటిసన్స్), జూన్ 11, 2026న జరిగిన తన బోర్డు సమావేశంలో, అర్హత కలిగిన క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ బయ్యర్స్‌కు (క్యూఐబి'లకు) ఒక్కో ఈక్విటీ షేరుకు రూ. 11.05 ఇష్యూ ధర చొప్పున, మొత్తం రూ. 150 కోట్ల విలువైన 13,57,46,600 ఈక్విటీ షేర్ల కేటాయింపును ఆమోదించింది. ఈ కంపెనీ, ఎఫ్‌పిఐలైన ఫైన్ ఓక్ గ్లోబల్ ఫండ్, మింట్ ఫోకస్ట్ గ్రోత్ ఫండ్ పిసిసి-సెల్ 1, సెయింట్ క్యాపిటల్ ఫండ్, నోవా గ్లోబల్ ఆపర్చునిటీస్ ఫండ్ పిసిసి-టచ్‌స్టోన్‌లకు మరియు ఏఐఎఫ్‌లైన కాంపాక్ట్ స్ట్రక్చర్ ఫండ్, టైగర్ స్ట్రాటజీస్ ఫండ్-Xలకు షేర్లను కేటాయించింది. గతంలో, 31 మార్చి 2026తో ముగిసిన త్రైమాసికానికి మరియు సంవత్సరానికి కంపెనీ అద్భుతమైన ఆదాయాలను నివేదించింది. క్యూ26 కోసం, కంపెనీ మొత్తం ఆదాయాన్ని రూ. 49583.69 లక్షలుగా నివేదించింది, ఇది గతేడాదితో పోలిస్తే 7.12% పెరిగింది. పన్ను తర్వాత లాభం (పాట్) రూ. 6370.77 లక్షలు (క్యూ26)గా నమోదైంది, ఇది రూ. 4317.11 లక్షల (క్యూ25) నుండి గతేడాదితో పోలిస్తే 47.57% వృద్ధిని సాధించింది. ఇపిఎస్ రూ. 0.65గా నివేదించబడింది. మోటిసన్స్ జ్యువెలర్స్ లిమిటెడ్, రెండు దశాబ్దాలకు పైగా సుసంపన్నమైన చరిత్ర కలిగిన ఆభరణాల రిటైల్ పరిశ్రమలో ఒక ప్రముఖ సంస్థ. ఇది బంగారం, వజ్రం, కుందన్ మరియు అనేక ఇతర విలువైన మరియు పాక్షిక-విలువైన రాళ్లతో సహా విభిన్న రకాల ఆభరణాల అమ్మకంలో ప్రత్యేకత కలిగి ఉంది. అదనంగా, ఈ సంస్థ ముత్యాలు, వెండి, ప్లాటినం మరియు ఇతర లోహాలతో పాటు, బంగారం మరియు వెండి నాణేలు, పాత్రలు మరియు ఇతర కళాఖండాలు వంటి అనేక రకాల ఇతర ఉత్పత్తులను కూడా అందిస్తుంది. సుమారు 25 సంవత్సరాల నిరూపితమైన ట్రాక్ రికార్డ్‌తో, మోటిసన్స్ జ్యువెలర్స్ గణనీయమైన వృద్ధిని సాధించి, 'పార్టీవేర్, జ్యువెలర్ మోటిసన్స్' అనే తన బ్రాండ్‌ను పటిష్టంగా స్థాపించుకుంది. పురాతన ముగింపు గల, ముత్యాలు, కుందన్ మరియు వజ్రాల ఆభరణాలతో కూడిన విస్తృత శ్రేణి సేకరణను అందించడంలో ఈ సంస్థ గర్విస్తుంది. మోటిసన్స్ జ్యువెలర్స్ యొక్క ముఖ్య బలం దాని నైపుణ్యం గల ఆభరణాల డిజైనర్లు సృష్టించిన డిజైన్ల వైవిధ్యంలో ఉంది. వీరు తాజా వినియోగదారుల అభిరుచులు మరియు ప్రాధాన్యతలకు అనుగుణంగా నిరంతరం ప్రత్యేకమైన మరియు విశిష్టమైన డిజైన్లను అభివృద్ధి చేస్తారు. మోటిసన్స్ జ్యువెలర్స్ యొక్క విస్తృతమైన ఉత్పత్తి పోర్ట్‌ఫోలియోలో 300,000 కంటే ఎక్కువ డిజైన్లు ఉన్నాయి, ఇవి అనేక రకాల ధరలను కవర్ చేస్తాయి. ఈ సంస్థ అందించే ఉత్పత్తులు వివాహాలు, వ్యక్తిగత మైలురాళ్లు, ఫ్యాషన్ ఈవెంట్‌లు, పండుగలు మరియు రోజువారీ దుస్తులతో సహా వివిధ సందర్భాలకు, అలాగే పిల్లలు మరియు పురుషుల కోసం ప్రత్యేక సేకరణలకు అనుగుణంగా ఉంటాయి.

## నాడు మహిళా మంత్రులను తిట్టినప్పుడు ఏమైంది మీ సంస్కారం..?

### డబ్బీరు ప్రశాంతి పట్నాయక్



**తగరపువలస , జూన్ 17 ( మనం న్యూస్ ) :** గత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో వైఎస్సార్‌సీపీ మహిళా మంత్రులను, మహిళా ప్రజా ప్రతినిధులను తెలుగుదేశం పార్టీ నేతలు ఇష్టారాజ్యంగా బూతులు తిడుతూ, అసభ్య పదజాలంతో విరుచుకుపడినప్పుడు కూటమి నేతల సంస్కారం ఎటు పోయిందని భీమిలి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ మహిళా అధ్యక్షురాలు డబ్బీరు ప్రశాంతి పట్నాయక్ ప్రశ్నించారు.

మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ పై హోం మంత్రి వంగలపూడి అనిత, ఇతర టీడీపీ నాయకులు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని, విమర్శలను ఆమె ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా డబ్బీరు ప్రశాంతి పట్నాయక్ మాట్లాడుతూ.. వైఎస్సార్‌సీపీ అధికారంలో ఉన్న సమయంలో సభలోనూ, బయటా మహిళా ప్రజాప్రతి నిధులపై టీడీపీ నేతలు చేసిన వ్యక్తిగత దాడులను రాష్ట్ర ప్రజలు ఇంకా మర్చిపోలేదని గుర్తుచేశారు. నాడు టీడీపీ చేసిన దిగజారుడు రాజకీయాలు ఒప్పయితే, నేడు ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే తప్పెలా అవుతుందని ప్రశ్నించారు.

గుడివాడ అమర్నాథ్ ఎక్కడా మహిళలను కించపరిచే విధంగా మాట్లాడలేదని, ప్రభుత్వం చేస్తున్న వైఫల్యాలను, గతంలో కూటమి నేతలు చేసిన వ్యాఖ్యలను మాత్రమే ఆయన ప్రస్తావించారని స్పష్టం చేశారు. తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి దళిత కార్డ్, మహిళా కార్డ్ వాడుకుంటూ రాజకీయం చేయడం శోచనీయమన్నారు. గతంలో తమ పార్టీ నేతలు మహిళా ప్రజాప్రతినిధులపై చేసిన అసభ్యకర వ్యాఖ్యలకు రాష్ట్ర మహిళా లోకానికి క్షమాపణ చెప్పాలని డబ్బీరు ప్రశాంతి పట్నాయక్ డిమాండ్ చేశారు.

# జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయం

### నేర సమీక్షా సమావేశంలో ఎస్పీ తుహిన్ సిన్హా

**అనకాపల్లి , జూన్ 17 ( మనం న్యూస్ ) :** అనకాపల్లి జిల్లా పోలీస్ కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా అధ్యక్షతన బుధవారం జిల్లా స్థాయి నెలవారీ నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లాలోని అందరు ఎస్డిపిఓలు , సర్కిల్ ఇన్స్పెక్టర్లు, మరియు సబ్ ఇన్స్పెక్టర్లు హాజరయ్యారు. సమావేశంలో భాగంగా ఎస్పీ జిల్లాలో నమోదైన వివిధ నేరాలు, దర్యాప్తులో ఉన్న కేసులు మరియు శాంతిభద్రతల పరిస్థితిపై సమగ్రంగా సమీక్షించారు. దర్యాప్తులో ఉన్న కేసులలో అధికారులు తీసుకోవాల్సిన తదుపరి చర్యలు, చట్టపరమైన జాగ్రత్తలపై ఆయన అధికారులకు దిశానిర్దేశం చేశారు. సమీక్షా సమావేశంలో ఎస్పీ ఆదేశించిన ముఖ్యమైన అంశాలు: సైబర్ మరియు సోషల్ మీడియా నేరాలపై ఉక్కుపాదం: ప్రస్తుతం సమాజంలో పెరుగుతున్న సైబర్ నేరాలు మరియు సోషల్ మీడియా వేదికగా జరిగే అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, వీటికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చి నిందితులను త్వరితగతిన పట్టుకోవాలని ఆదేశించారు. మహిళలు, పిల్లల రక్షణ – పోక్సో కేసులు: మహిళలపై జరిగే దాడులు, రేప్ కేసులు మరియు పోక్సో చట్టం కింద నమోదైన కేసుల్లో దర్యాప్తు అత్యంత పారదర్శకంగా, వేగంగా జరగాలన్నారు. ఇటువంటి కేసుల్లో 60 రోజులు మరియు 90 రోజుల కాలపరిమితి లోపు చార్జ్ షీట్ దాఖలు చేయాలని స్పష్టం చేశారు.?ఎస్సీ/ఎస్టీ చట్టం కేసులు: ఎస్సీ, ఎస్టీలపై జరిగే దౌర్జన్యాల కేసుల దర్యాప్తులో ఎటువంటి ఆలస్యం వహించరాదని, చట్ట ప్రకారం నిర్ణీత గడువులోగా దర్యాప్తు పూర్తి చేసి బాధితులకు న్యాయం చేయాలని సూచించారు.పెండింగ్ కేసుల పరిష్కారం: పెండింగ్‌లో ఉన్న అన్ని అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులను సంవత్సరం వారీగా, కారణాల వారీగా విశ్లేషించి, వాటిని త్వరితగతిన ముగించాలని ఇన్వెస్టిగేషన్ అధికారులను ఆదేశించారు.?ఆస్తి సంబంధిత నేరాల నియంత్రణ: ఈ ఏడాది జనవరి 1, 2026 నుండి జూన్ 5, 2026 వరకు జిల్లాలో జరిగిన దొంగతనాలు, రికవరీ మరియు ఇతర ఆస్తి సంబంధిత నేరాల పై ఎస్పీ గారు సమీక్ష జరిపారు. రాత్రి వేళల్లో గస్తీ ముమ్మరం చేయాలని, పాత నేరస్థుల కదలికలపై నిఘా ఉంచాలని చెప్పారు.?సాంకేతికతను వాడుకుంటూ నేరాల నియంత్రణలో ఐటీ కోర్ టీమ్ కీలక పాత్ర పోషించాలని, కేసుల డేటాను నిరంతరం అప్‌డేట్



చేయాలని ఎస్పీ పేర్కొన్నారు.ప్రజలకు ఫ్రెండ్లీ పోలీసింగ్ సేవలు అందిస్తూ, జిల్లాను నేరరహిత జిల్లాగా మార్చడానికి ప్రతి ఒక్క అధికారి బాధ్యతాయుతంగా పనిచేయాలని తుహిన్ సిన్హా పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో అనకాపల్లి సబ్ డివిజన్ అదనపు ఎస్పీ ఎం.శ్రావణీ, నర్సీపట్నం సబ్ డివిజన్ డీఎస్పీ పి.శ్రీనివాస రావు, పరవాడ సబ్ డివిజన్ డీఎస్పీ బి.మోహన రావు, ఎస్.బి డీఎస్పీ జీ.ఆర్.ఆర్.మోహన్, మహిళా పోలీస్ స్టేషన్ డీఎస్పీ ఇ.శ్రీనివాసులు, ఏ.ఆర్ డీఎస్పీ కె.రవి కుమార్, ఏవో సీహెచ్.తిలక్ బాబు, సీఐలు బాల సూర్యారావు, లక్ష్మి, శ్రీనివాసరావు, సతీష్, మన్మధ రావు ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# మాతృబడికి ఆర్మీ జవాన్ల అపురూప కానుక

### దేవరాపల్లి పాఠశాలలో సరస్వతీ ఆలయాన్ని నిర్మించిన 20 మంది సైనికులు

**దేవరాపల్లి , జూన్ 17 ( మనం న్యూస్ ) :** “మనం ఎంత ఎత్తుకు ఎదిగినా చదువు చెప్పిన బడిని మరవకూడదు” అనే నానుడిని నిజం చేస్తూ దేశ సరిహద్దుల్లో సేవలందిస్తున్న 20 మంది ఆర్మీ జవాన్లు తమ మాతృ విద్యాలయానికి అరుదైన కానుక అందించారు. దేవరాపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుకున్న ఈ జవాన్లు రూ.5 లక్షలు స్వయంగా సమకూర్చి పాఠశాల ఆవరణలో సరస్వతీ దేవి ఆలయాన్ని నిర్మించారు. బుధవారం జరిగిన విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో అర్చకుడు అఖిల్ శర్మ వేదమంత్రాలతో పూజలు నిర్వహించారు. దేశ రక్షణలో బిజీగా ఉన్నా సెలవుల్లో వచ్చినప్పుడు పాఠశాలను సందర్శించిన జవాన్లు, విద్యార్థుల్లో భక్తిభావం పెంచేందుకు ఆలయ నిర్మాణానికి నిర్ణయించుకున్నారు. గత ఏడాది శంకుస్థాపన చేసి, తమ జీతాల నుంచి నెలవారీగా డబ్బు దాచి ఈ ఏడాది పనులు పూర్తి చేశారు. ప్రధానోపాధ్యాయురాలు సీహెచ్ ఉమా మాట్లాడుతూ, “యూనిఫాంలో ఉన్న మా పిల్లలు బడికి గుడి కట్టించడం మాకు గర్వకారణం. ఇక నుంచి ప్రతి రోజూ పిల్లలు సరస్వతీ అమ్మకు నమస్కరించి తరగతులకు వెళ్తారు” అని తెలిపారు. 10వ తరగతి విద్యార్థిని లక్ష్మి మాట్లాడుతూ, “మా స్కూల్ అన్నయ్యలు ఆర్మీలో ఉండి మా కోసం గుడి కట్టించారు. మేము కూడా బాగా చదివి దేశానికి సేవ చేస్తాం” అని చెప్పింది.పూర్తిగా గ్రానైట్ రాయితో, స్కూల్



ఆవరణలోనే అందరికీ అందుబాటులో ఉండేలా నిర్మాణం. వసంత పంచమి రోజున ప్రత్యేక పూజలు, ఆ రోజు పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించాలని నిర్ణయం.చదువుతో పాటు సంస్కారం, దేశభక్తి ముఖ్యమని విద్యార్థులకు ప్రత్యక్షంగా చూపించిన సంఘటన ఇది.ఈ కార్యక్రమంలో జవాన్లు గుల్లిపల్లి అప్పలనాయుడు, కొల్లి సింహాద్రి, సత్యవరపు ఆనంద్, కొరుపోలు దేవునాయుడు, కొల్లు శ్రీను, గుల్లిపల్లి చంద్రరావు తదితరులతో పాటు మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు, ఎంఈఓ ఈశ్వరరావు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# వరుస ఆటో దొంగతనాల కేసులో పాత నేరస్తుడు అరెస్ట్

**భీమునిపట్నం , జూన్ 17 ( మనం న్యూస్ ) :** పీఎం పాలెం క్రైమ్ పోలీస్ స్టేషన్ పరిధిలో వరుస ఆటో దొంగతనాలకు పాల్పడుతున్న పాత నేరస్థుడిని పి. ఎం పాలెం పోలీసులు అరెస్ట్ చేశారు. అతని వద్ద నుండి దొంగిలించబడిన 4 ఆటోలతో పాటు, సెంటరింగ్ ఐరన్ సామాగ్రిని స్వాధీనం చేసుకున్నారు.? ఈనెల 3వ తేదీన కొమ్మాది జంక్షన్ వికలాంగుల కాలనీకి చెందిన కొట్నాన శ్రీహరి అనే వ్యక్తి తన ఇంటి ముందు పార్క్ చేసిన ఆటో దొంగతనానికి గురైందని పీఎం పాలెం క్రైమ్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. విశాఖ సిపి శంఖబ్రత బాగ్చీ, డీసీపీ (క్రైమ్స్) కె.లతా మాధురి, ఏసీపీ జి.భవ్యరెడ్డిల ఆదేశాల మేరకు..నార్త్ సబ్ డివిజన్ క్రైమ్స్ ఇన్స్పెక్టర్ బి.ఎస్.ఎస్. ప్రకాష్ ఆధ్వర్యంలో పీఎంపాలెం క్రైమ్స్ ఎస్ఐ ఎస్.సూర్యప్రకాశ్ రావు, సిబ్బంది బృందంగా ఏర్పడ్డారు.? కొమ్మాది జంక్షన్, శివశక్తినగర్, అయ్యప్పనగర్, డ్రైవర్స్ కాలనీ పరిసరాల్లోని సీసీటీవీ ఫుటేజీలను క్షుణ్ణంగా పరిశీలించి నిందితుడిని గుర్తించారు. మధురవాడ కొమ్మాది జంక్షన్ శివశక్తినగర్ రోడ్డుకు చెందిన పిల్లా దుర్గారావు (35) అనే పాత నేరస్థుడిని అదుపులోకి తీసుకుని విచారించగా అసలు నిజాలు వెలుగులోకి వచ్చాయి.? నిందితుడు పిల్లా దుర్గారావు, శ్రీహరి ఆటోనే కాకుండా పరిసర ప్రాంతాల్లో మరికొన్ని దొంగతనాలకు పాల్పడినట్లు



ఒప్పుకున్నాడు. అతని వద్ద నుండి ఆటోలు పోలీసులు రికవరీ చేసి, నిందితుడిని రిమాండ్‌కు తరలించారు.? ఆటో నెం.ఏపీ 31 టీజీ 6289 (కొట్నాన శ్రీహరిది)? ఆటో నెం. ఏపీ 35 ఎక్స్ 6591 (కొమ్మాది డ్రైవర్స్ కాలనీకి చెందిన కుమారపు కళ్యాణ్ కుమార్‌ది),? ఆటో నెం.ఏపీ 31 టీడీ 9855 (శివశక్తినగర్‌కు చెందిన అదపా జీవరత్నంది),?ఆటో నెం.ఏపీ 31 టీజీ 4707 (అయ్యప్ప నగర్‌కు చెందిన పూసర్ల నాగరాజుది) శివశక్తినగర్ రోడ్డులోని శ్రీ విజయదుర్గ వైబ్రేటర్స్ షాప్ నుండి దొంగిలించిన 4కాలమ్ బాక్స్ రెక్కలు, ఐరన్ స్క్రాప్ పోలీసులు స్వాధీన పరుచుకున్నారు.?

# గాలి వర్షం బీభత్సం..వంగిపోయిన విద్యుత్ స్తంభాలు నేల కూలిన చెట్లు






**అనకాపల్లి / చీడికాడ , జూన్ 17 ( మనం న్యూస్ ) :** అనకాపల్లి జిల్లా చీడికాడ మండలంలో బుధవారం మధ్యాహ్నం భారీ గాలి వర్షం కురిసింది. పలుచోట్ల చెట్లు నేలకూలాగా. కొన్నిచోట్ల విద్యుత్ స్తంభాలు వంగిపోయాయి. కోణం పంచాయతీ శివారు కొత్త వీధి ప్రాంతంలో పలు చెట్లు నేలకూలుగా విద్యుత్ స్తంభాలు ముంగిపోయి విద్యుత్ వైర్లు తెగిపోయాయి. వేసవి ప్రారంభం అయినప్పటి నుండి మండలంలో వేసవి తాపానికి ప్రజలు తల్లడిల్లుతున్న సమయంలో వర్షం కురవడంతో వాతావరణం చల్లబడినప్పటికీ పలుచోట్ల చెట్లు అరటి తోటలు విద్య స్తంభాలు నెలకొరిగాయి. దీంతో పలు గ్రామాల్లో విద్యుత్ అంతరాయం ఏర్పడింది.

# నిస్వార్థపరుడు పరవాడ ప్రసాద్..మాజీ ఉపముఖ్యమంత్రి బూడి

**అనకాపల్లి / చీడికాడ , జూన్ 17 ( మనం న్యూస్ ) :** నిస్వార్థపరుడు కల్మషం లేని వ్యక్తి పరవాడ ప్రసాద్ అని మాజీ ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. అనకాపల్లి జిల్లా చీడికాడ మండల కేంద్రానికి చెందిన పరవాడ ప్రసాద్ ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన విషయం తెలిసింది. బుధవారం ఏర్పాటు చేసిన సంతాప సభలో మాజీ ఎమ్మెల్యే ఎలమంచిలి నియోజకవర్గం వైసీపీ ఇన్చార్జ్ కర్ణం ధర్మశ్రీ,దొండా రాంబాబు, వైచర్ల నానాజీ, ఎర్ర అప్పారావు. వైసీపీ చీడికాడ గ్రామ శాఖ అధ్యక్షుడు పరవాడ మహేష్, మాజీ సర్పంచ్ నందారపు రమణబాబు, పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు మాట్లాడుతూ వైసిపి



కార్యకర్తగా కొనసాగుతూ అనేక మందికి అనేక రకాలుగా సహాయ సహకారాలు అందించాలని, నిస్వార్థంతో ప్రజాసేవకు అంకితమయ్యే వ్యక్తి ప్రసాద్ అన్నారు. అటువంటి వ్యక్తి మృతి చెందడం బాధాకరం అన్నారు. నా కుటుంబానికి అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

## ప్రజా భద్రతపై పోలీసుల చైతన్య సదస్సు

- బండిరేవు గ్రామంలో సైబర్ క్రైమ్, గంజాయి, మహిళల భద్రతపై అవగాహన.
- నేరాల నివారణకు ప్రజల సహకారం అవసరం..." ఏటపాక సీఐ కృష్ణ "



**చింతూరు , ఎటపాక , జూన్ 17 ( మనం న్యూస్ ) :** ఎటపాక మండలంలోని బండిరేవు గ్రామంలో మంగళవారం సైబర్ క్రైమ్, గంజాయి నిర్మూలన, రోడ్డు ప్రమాదాల నివారణ, మహిళల భద్రత అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎటపాక సీఐ వి. కృష్ణ పాల్గొని గ్రామస్తులకు పలు సూచనలు చేశారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఓటీపీలు, బ్యాంకు వివరాలు, వ్యక్తిగత సమాచారాన్ని ఎవరికీ వెల్లడించవద్దని సూచించారు. గంజాయి వినియోగం, అక్రమ రవాణా వల్ల యువత భవిష్యత్తు దెబ్బతింటుందని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, ద్విచక్ర వాహన దారులు హెల్మెట్లు ధరించాలని కోరారు. అదేవిధంగా మహిళల భద్రతకు సంబంధించిన చట్టాలు, అత్యవసర సహాయ నంబర్ల గురించి వివరించారు. ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే పోలీసులను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమం లో ఎటపాక పోలీస్ సిబ్బంది, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## సర్ కార్యక్రమంపై అవగాహన



**ముంచంగిపుట్టు , జూన్ 17 ( మనం న్యూస్ ) :** అల్లూరి సీతారామరాజు జిల్లా,ముంచంగిపుట్టు మండలం,ఏనుగురాయి గ్రామ పంచాయతీ లో సర్ ప్రోగ్రాం 2026 సచివాలయ సిబ్బంది నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షుడు శ్రావణ్ కుమార్,తెదేపా మండల తెలుగు యువత అధ్యక్షుడు ఎం చిన్ని బాబు పాల్గొన్నారు. జనసేనా మండల అధ్యక్షుడు శ్రావణ్ కుమార్, తెదేపా మండల యువత అధ్యక్షుడు ఎం చిన్ని బాబు మాట్లాడుతూ..2002 తర్వాత మళ్లీ ఇన్నాళ్లకు ఏపీలో చేస్తున్న పెద్ద సర్వే ఇది అని అలాగే ఇంటింటికీ బూత్ లెవెల్ ఆఫీసర్ మీ ఇంటికి వచ్చి ఓటరు వివరాలు వెరిఫై చేస్తారు.ప్రతి పోలింగ్ స్టేషన్‌కు ఒక బి ఎల్ వో ఉంటారు.అలాగే చనిపోయిన వాళ్ల పేర్లు,డూప్లికేట్ ఓట్లు,శాశ్వతంగా అడ్రస్ మారిన వాళ్లది తొలగించాలని,అలానే 18 ఏళ్లు నిండిన కొత్త ఓటర్లు చేయించుకోవాలని ,అలానే పేరు, వయస్సు,అడ్రస్‌లో తప్పులుంటే సరిచేసుకోవాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వనభసింగి మాజీ సర్పంచ్ వి.లక్ష్మణ్, జనసేన మండల ప్రధాన కార్యదర్శి జి సతీష్ కుమార్,సచివాలయ సిబ్బంది, పంచాయతీ ప్రజలు పాల్గొన్నారు.

# వెన్నుపోటుకు పేటెంట్ హక్కుదారుడు జగన్

**- రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టి ఇప్పుడు నీతులు చెబుతున్నాడు**
**- అబద్ధాలతో అధికారం...అరాచకాలతో గత ఐదేళ్లు పాలన**
**- తల్లి, చెల్లిని రాజకీయంగా వాడుకుని పక్కన పెట్టింది ఎవరు?**
**- రాష్ట్ర భవిష్యత్తును తాకట్టు పెట్టిన జగన్‌కు ప్రజలే గుణపాఠం చెప్పారు**
**- అప్పులు, అరాచకాలు, అబద్ధాల పాలనకు 2024లో ముగింపు పలికారు**
**- కులాలు, మతాల మధ్య చిచ్చు పెట్టడం వైసీపీ నైజం**
**- 2014లో రాష్ట్రాన్ని నిర్మించాం... 2019లో రాష్ట్రాన్ని నాశనం చేశారు**
**- గొడ్డలి రాజకీయాలు కాదు..అభివృద్ధి రాజకీయాలే కూటమి ప్రభుత్వ అజెండా**
**- రెండేళ్లలోనే రాష్ట్రానికి కొత్త దిశ చూపిన చంద్రబాబు ప్రభుత్వం**
**- కులాలు, మతాల పేరుతో జగన్ చిచ్చు పెట్టే కుట్రలను తిప్పికొడతాం - మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**




**అమరావతి , జూన్ 17 ( మనం న్యూస్ ) :** రాష్ట్ర రాజకీయాల్లో వెన్నుపోటు గురించి మాట్లాడే నైతిక హక్కు జగన్ మోహన్ రెడ్డికి లేదని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తీవ్రస్థాయిలో విమర్శించారు. వెన్నుపోటుకు కర్త, కర్మ, క్రియ జగన్‌నేనని, ఆ పదానికి పేటెంట్ హక్కులు ఎవరైనా ఇవ్వాలంటే అది జగన్‌కే ఇవ్వాలని ఎద్దేవా చేశారు. బుధవారం మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో మంత్రి మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర ప్రజలు గతాన్ని ఒక్కసారి గుర్తు చేసుకోవాలని కోరుతున్నాను. రాష్ట్ర విభజన తర్వాత 2014లో ఆంధ్రప్రదేశ్ తీవ్ర సంక్షోభంలో పడింది. రాజధాని లేదు, ఆదాయం లేదు, పరిశ్రమలు లేవు, ఉద్యోగ అవకాశాలు లేవు. అలాంటి క్లిష్ట పరిస్థితుల్లో రాష్ట్రాన్ని గాడిలో పెట్టగల సమర్థ నాయకుడు కావాలని ప్రజలు భావించి తెలుగుదేశం పార్టీకి అవకాశం ఇచ్చారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అభివృద్ధి, సంక్షేమాన్ని రెండు కళ్లుగా భావించి రాష్ట్ర పునర్నిర్మాణానికి శ్రీకారం చుట్టాం. ఐదేళ్లలో ప్రజలు ఊహించని స్థాయిలో అభివృద్ధి చేసి ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే ఆదర్శ రాష్ట్రంగా నిలబెట్టేందుకు కృషి చేశాం. అయితే 2019లో అబద్ధాలు, అసత్యాలు, సాధ్యం కాని హామీలతో ప్రజలను మోసం చేసి జగన్ అధికారంలోకి వచ్చారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఐదేళ్లపాటు రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో వెనక్కి నెట్టారు. మాట్లాడే స్వేచ్ఛ లేకుండా చేశారు. ప్రశ్నించిన వారిపై కేసులు పెట్టారు. వ్యవస్థలను నిర్వీర్యం చేశారు. దళితులు, గిరిజనులు, బలహీన వర్గాలపై దమనకాండ సాగించారని తెలిపారు. రాష్ట్ర భవిష్యత్తును తాకట్టు పెట్టి లక్షల కోట్ల అప్పులు చేసి ఆంధ్రప్రదేశ్‌ను ఆర్థికంగా దివాళా అంచుకు చేర్చారు ప్రభుత్వ ఆస్తులు, కార్యాలయాలు, మార్కెట్లు, వివిధ ఆదాయ వనరులను తాకట్టు పెట్టి భారీ స్థాయిలో అప్పులు తెచ్చింది. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను సంక్షోభంలోకి నెట్టింది. మద్యం ఆదాయాన్ని కూడా భవిష్యత్ తరాలకు భారం అయ్యేలా ఉపయోగించారు. అభివృద్ధి లేకుండా, ఆదాయ సృష్టి లేకుండా అప్పులపై ఆధారపడిన పాలన సాగింది. వైసీపీ అరాచక పాలనను చూసిన ప్రజలు మళ్లీ చంద్రబాబు నాయుడు నాయకత్వాన్నే కోరుకున్నారు. అందుకే తెలుగుదేశం పార్టీ, జనసేన, బీజేపీ కూటమికి ఘన విజయాన్ని అందించి రాష్ట్ర పునర్నిర్మాణ బాధ్యతలు అప్పగించారు. నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో, కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రం వేగంగా అభివృద్ధి బాటలో పయనిస్తోంది. ఈ అభివృద్ధిని చూసి ఓర్వలేక జగన్ మరోసారి అబద్ధాలు, ఆరోపణలు, విద్వేష రాజకీయాలతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని మంత్రి అచ్చెన్నాయుడు మండిపడ్డారు. ఈ రోజు "వెన్నుపోటు" పేరుతో ర్యాలీలు నిర్వహిస్తున్న జగన్ మోహన్ రెడ్డి ముందుగా తన రాజకీయ చరిత్రను చూసుకోవాలి. కాంగ్రెస్ పార్టీ, సోనియా గాంధీ కుటుంబం అండతో ఆయన కుటుంబానికి రాజకీయ గుర్తింపు వచ్చింది. వైఎస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రి పదవిని అడ్డం పెట్టుకుని రాజకీయంగా, ఆర్థికంగా ఎదిగి లక్ష కోట్ల అక్రమాస్తులు సంపాదించి, జైలుకు వెళ్లిన వ్యక్తి జగన్. తండ్రి మరణించిన సమయంలోనే ముఖ్యమంత్రి పదవి కోసం సంతకాల సేకరణ జరిపించడం రాజకీయ చరిత్రలో ఎప్పటికీ మచ్చగా మిగిలిపోతుంది. పదవి రాలేదని కాంగ్రెస్‌ను వీడి కొత్త పార్టీ పెట్టడం వెన్నుపోటు కాదా? జైలులో ఉన్న సమయంలో తల్లి, చెల్లెలు పార్టీ కోసం కష్టపడితే, అధికారంలోకి వచ్చిన తర్వాత వారినే దూరం పెట్టడం వెన్నుపోటు కాదా? ఈ ప్రశ్నలకు ముందు సమాధానం చెప్పాలి. ఐదేళ్ల పాలనలో ఒక్క డీఎస్సీ కూడా నిర్వహించని జగన్ ఈ రోజు యువత గురించి మాట్లాడటం హాస్యాస్పదం. సీపీఎస్ రద్దు చేస్తామని హామీ ఇచ్చి అమలు చేయలేదు. సంపూర్ణ మద్యనిషేధం తీసుకొస్తామని చెప్పి మాట తప్పారు. ఉద్యోగాలు, సంక్షేమం, రైతు సంక్షేమం, మహిళా సంక్షేమం ప్రతి అంశంలో ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించారు. ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోని వ్యక్తికి మ్యానిఫెస్టో గురించి మాట్లాడే నైతిక హక్కు లేదు. ప్రజలను మోసం చేసినందుకు జగన్ రాష్ట్ర ప్రజలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలి. డీఎస్సీ నియామకాలపై వైసీపీ చేస్తున్న ఆరోపణలు పూర్తిగా రాజకీయ ప్రేరేపితమైనవి. ఏదైనా అక్రమం జరిగి ఉంటే ఆధారాలతో ముందుకు రావాలని మంత్రి నారా లోకేష్ బహిరంగంగా సవాలు విసిరారు. ధైర్యం ఉంటే చర్చకు రావాలి. అధికారిక వివరాలు బయటకు వచ్చిన తర్వాత వైసీపీ ఆరోపణల్లో నిజం లేదని స్పష్టమైంది. సంవత్సరం క్రితం జరిగిన ప్రక్రియపై ఇప్పుడు అకస్మాత్తుగా ఆరోపణలు చేయడం వెనుక రాజకీయ కుట్ర మాత్రమే ఉంది. ప్రజల దృష్టిని అసలు సమస్యల నుంచి మళ్లించేందుకు డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు. 2019లో అసత్య ప్రచారాలతో ప్రజలను మోసం చేసిన విధానాన్నే మళ్లీ అమలు చేయాలని చూస్తున్నారు. అయితే ఈసారి ప్రజలు ఆ మోసాలకు అవకాశం ఇవ్వరు. వైసీపీ రాజకీయాల మూల సిద్ధాంతం ప్రజలను విభజించడం. మతాలు, కులాలు, ప్రాంతాల మధ్య విభేదాలు సృష్టించి రాజకీయ లబ్ధి పొందాలని ఎప్పటికప్పుడు ప్రయత్నిస్తున్నారు. రాష్ట్రంలో సామాజిక సామరస్యాన్ని దెబ్బతీయడానికి కుట్రలు చేస్తున్నారు. ఏదైనా సంఘటన జరిగిన వెంటనే దానికి కులరంగు పులిమి ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారు. ప్రభుత్వం మాత్రం ప్రతి అంశంపై బాధ్యతాయుతంగా స్పందిస్తోంది. ఆరోపణలు వచ్చిన వెంటనే విచారణలు జరిపి నిజానిజాలు బయటపెడుతోంది. రాష్ట్రంలో శాంతి, భద్రత, సామాజిక సామరస్య పరిరక్షణకు కట్టుబడి ఉంది. మత్స్య, ఆక్వా రంగాల అభివృద్ధికి తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుంది. విద్యుత్ చార్జీల తగ్గింపు, రైతులకు ప్రోత్సాహకాలు, మౌలిక సదుపాయాల కల్పన, అదనపు ఆర్థిక సహాయం వంటి చర్యలతో ఆక్వా రంగాన్ని లాభదాయకంగా మార్చింది. ప్రపంచ పరిస్థితులు, యుద్ధాల ప్రభావంతో కొన్ని ఇబ్బందులు వచ్చినా ప్రభుత్వం రైతుల పక్షానే నిలుస్తోంది. ఫీడ్ ధరలు, ఉత్పత్తి వ్యయాలు, మార్కెట్ పరిస్థితులపై నిరంతరం సమీక్షలు నిర్వహిస్తూ రైతులకు ఎలాంటి నష్టం కలగకుండా చర్యలు తీసుకుంటోంది. రైతులకు వ్యతిరేకంగా కూటమి ప్రభుత్వం ఒక్క నిర్ణయం కూడా తీసుకోదు. హోం మంత్రి వంగలపూడి అనితపై వైసీపీ నాయకులు చేసిన వ్యక్తిగత, అవమానకర వ్యాఖ్యలు అత్యంత దురదృష్టకరం. మహిళలను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత. రాజకీయ విమర్శలు విధానాలపై ఉండాలి గానీ వ్యక్తిగతంగా, మహిళల గౌరవాన్ని దెబ్బతీసేలా మాట్లాడటం ప్రజాస్వామ్య సంస్కృతి కాదు. ఈ వ్యాఖ్యలపై సంబంధిత నాయకులు, జగన్ మోహన్ రెడ్డి రాష్ట్ర మహిళలకు మరియు హోం మంత్రికి క్షమాపణ చెప్పాలి. రాష్ట్రాన్ని ఐదేళ్లపాటు అప్పుల ఊబిలోకి నెట్టి, అభివృద్ధిని అడ్డగించి, ప్రజలను విభజించే రాజకీయాలు చేసిన వైసీపీ ఇప్పుడు మళ్లీ అసత్య ప్రచారాలతో ప్రజలను మోసం చేయాలని చూస్తోంది. కానీ ప్రజలు అన్నీ గమనిస్తున్నారు. గత అనుభవాలను మరిచిపోలేదు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం రాష్ట్ర పునర్నిర్మాణాన్ని లక్ష్యంగా పెట్టుకుని ముందుకు సాగుతోంది. అభివృద్ధి, సంక్షేమం, పెట్టుబడులు, ఉపాధి, రైతు సంక్షేమం, మహిళా సాధికారత ప్రతి రంగంలో రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలబెట్టేందుకు కట్టుబడి ఉంది. ప్రజలు కూడా ఈ అభివృద్ధి యజ్ఞంలో భాగస్వాములు కావాలని మంత్రి అచ్చెన్నాయుడు పిలుపునిచ్చారు.

# దళితుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ఎస్సీ కమిషన్ అండగా ఉంటుంది

## ఎస్సీ కమిషన్ సభ్యులు రావాడ సీతారాం

**విశాఖపట్నం , జూన్ 17 ( మనం న్యూస్ ) :** విశాఖపట్నం జిల్లా గాజువాక తహసీల్దార్ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యులు రావాడ సీతారాం ఆధ్వర్యంలో దళితుల సమస్యలపై ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన దళిత ప్రజలు తమ భూ వివాదాలు, సామాజిక వివక్ష, సంక్షేమ పథకాల అమలులో జాప్యం, ఉపాధి, గృహాలు, పెన్షన్లు మరియు ఇతర సమస్యలను నేరుగా కమిషన్ సభ్యుల దృష్టికి తీసుకువచ్చారు. ప్రజల నుంచి వినతిపత్రాలను స్వీకరించిన రావాడ సీతారాం ప్రతి ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత అధికారులను అక్కడికక్కడే వివరణ కోరుతూ సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, “దళితుల హక్కులకు భంగం కలిగించే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోము. దళితులపై వివక్ష, అన్యాయం, వేధింపులు జరిగితే రాష్ట్ర ఎస్సీ కమిషన్ కఠినంగా స్పందిస్తుంది. బాధితులకు న్యాయం జరిగే





వరకు కమిషన్ అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఎస్సీ కమిషన్ సభ్యులను నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ వైస్ చైర్మన్, మనం ఉత్తరాంధ్ర రీజినల్ బ్యూరో చీఫ్ తిలక్, మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా దుస్సాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు ఆర్‌డిఓ దిలీప్ చక్రవర్తి జోనల్ కమీషనర్ శేషాద్రి త్రినాధ్ ,సౌత్ ఏసీపీ వై. శ్రీనివాస రావు సీఐ గాజువాక నమ్మి గణేష్ వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, దళిత సంఘాల నేతలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

WANTED REPORTERS

మనం
జనం కోసం అక్షర యజ్ఞం...

రెండు తెలుగు రాష్ట్రాల్లో తనకంటూ ఓ ప్రత్యేకతను సంతరించుకుని ప్రజల గొంతుకై కొనసాగుతున్న మనం తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు విలేకరులు కావలెను. స్థానిక సమస్యలపై అవగాహన కలిగి తెలుగు భాషపై పట్టున్నవారు సంప్రదించగలరు..

కావలసిన జిల్లాలు

విశాఖపట్నం , అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు

పైన పేర్కొన్న జిల్లాలకు వాటి పరిధిలోని మండలాలకు రిక్రూట్మెంట్ జరుగుతుంది.

ఆసక్తి కలవారు సంప్రదించగలరు

విలేకరులు కావలెను (కాంటాక్ట్ ఇమీడియెట్లీ)

ఎం.వి.ఎస్.జి. తిలక్, ఉత్తరాంధ్ర రీజినల్ బ్యూరో చీఫ్

e-mail id : journalist.tilak03@gmail.com

సంప్రదించాల్సిన నెంబరు : 94945 24365

## 43 మంది వైద్యులపై వేటు..శాశ్వతంగా తొలగించాలని నిర్ణయం : మంత్రి సత్యకుమార్

**అమరావతి , జూన్ 17 ( మనం న్యూస్ ):** ప్రభుత్వ వైద్య సేవలకు అనధికారికంగా దూరంగా ఉన్న 43 మంది వైద్యులపై వేటు వేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైంది. వారిని శాశ్వతంగా తొలగించేందుకు ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ బుధవారం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. గరిష్ఠంగా నాలుగేళ్ల నుంచి విధులకు రాకుండా ఉన్న వారికి నిబంధనల ప్రకారం నోటీసులు జారీ చేయడంతో పాటు వారిపై అభియోగాలు నమోదు చేశామని చెప్పారు. నోటీసులిచ్చినా స్పందించకపోవడంతో వారిని విధుల నుంచి శాశ్వతంగా తప్పించాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ (డీఎ?సహెచ్) పరిధిలో దాదాపు 118 మంది అనధికారికంగా విధులకు దూరంగా ఉన్నారని మంత్రి తెలిపారు. వారిపై




నిబంధనలను అనుసరించి అధికారులు చర్యలు ప్రారంభించారని, ఇందులో భాగంగానే 43 మంది వైద్యులను శాశ్వతంగా విధుల నుంచి తప్పించే ప్రక్రియ మొదలైందని తెలిపారు. మరో 34 మంది వైద్యులు నోటీసులు తీసుకున్న తర్వాత డీఎ?సహెచ్ డైరెక్టర్ చక్రధర్‌బాబుకు రాజీనామా పత్రాలు సమర్పించారని తెలిపారు. వీరిలో 15 మంది రాజీనామాలను ప్రభుత్వం ఆమోదించనుందని చెప్పారు. మిగిలిన 19 మందిపై జిల్లాల వారీగా విచారణాధికారులను నియమించిందన్నారు. విచారణాధికారులు ఇచ్చే నివేదిక ప్రకారం వారిపై చర్యలు తీసుకుంటామన్నారు.